బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



శుభాకాంక్షలు తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రామచందర్‌రావుని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రేపు వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ఆల్విన్‌కాలనీ: దివంగత నేత, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆనంద్ తెట్టబావి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లి, పాపిరెడ్డినగర్, జగద్గిరిగుట్ట, వివేకానందనగర్ డివిజన్ దీనబంధు చౌరస్తాలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శాకాంబరి దేవిగా అలంకరణ



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ తులసినగర్‌లోని కనకదుర్గ పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి బస్తీ లీడర్ అంకిత్‌సింగ్, పాండు యాదవ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ మాతా శ్రీ గ్రూపు సభ్యురాలు కె. స్వర్ణలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. కార్యక్రమంలో శారద, లేఖ, సంగీత, భారతి, ధనలక్ష్మి, లోవ కుమారి, లక్ష్మి, తులసి, ఝాన్సీ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి అందజేత



ఆల్విన్‌కాలనీ: పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి క్రీడా సామాగ్రి అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలోని యూత్‌కు క్రీడా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి. ప్రసాద్, భార్గవ్, రిత్విక్, సాయి, కల్యాణ్ పాల్గొన్నారు.

సన్మానం

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు శాశ్వత సీఈఓగా ఎండీ అసదుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఎండీ అసదుల్లాను ఆదివారం న్యాయవాది మిథున్ పాంలందర్ థోర్, బీఆర్ఎస్ నాయకులు జి. స్వరూప్ కలిసి సన్మానించారు.



సెవెన్ హిల్స్ కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలో పీఏసీ చైర్మన్ గాంధీ

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల్లో ఆదివారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, విష్ణు సహస్ర నామ పూజలు నిర్వహించారు. –కూకట్‌పల్లి



ప్రత్యేక పూజలు అందుకున్న సీతారామచంద్ర హనుమాన్‌లు



తులసినగర్‌లో శాకాంబరి దేవిగా అమ్మవారి దర్శనం



శ్రీహరిహర క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి



సప్తగిరి కాలనీలోని రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్‌లోని వీరాంజనేయ శివాలయ అభిషేకంలో పాల్గొన్న భక్తులు



ఆంజనేయ నగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బాబురావు తదితరులు



ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న భక్తులు

‘వైఎస్సార్ స్ఫూర్తి’ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఈశ్వర ప్రసాద్ రెడ్డి, ఎస్‌వీఎస్‌రెడ్డి, రాఘవ్, సురేందర్ తదితరులు

కూకట్‌పల్లి: వైఎస్సార్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం, వైఎస్సార్ 76వ జయంతి వేడుకలను మంగళవారం హైటెక్ సిటీ వద్ద బుట్ట కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. ఆదివారం హెచ్‌ఎంటీ కాలనీ వద్ద వైఎస్సార్ స్ఫూర్తి వ్యవస్థాపకులు వై. ఈశ్వర ప్రసాద్ రెడ్డి, సభ్యులు ఏపీ రెడ్డి, ఎస్‌వీఎస్ రెడ్డి వైఎస్సార్ స్ఫూర్తి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమణారెడ్డి, వెంకటస్వామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాయల్, భాస్కర్ రెడ్డి, బ్రహ్మానందం రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, గిరిధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఉత్తం రెడ్డి, శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి



డ్రైనేజీ లైన్ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద మ్యాన్‌హోల్ నుంచి డ్రైనేజీ నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించటంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమస్యను ఆదివారం పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లమ్మ చెరువు పక్క నుంచి డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, డ్రైనేజీ పైపులైన్‌లో సమస్య ఏర్పడిందన్నారు. ఇప్పటికే హిటాచి మరమ్మతు పనులు ప్రారంభించారని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లపైకి పొంగుతున్న నీటిని నిలిపివేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజుగౌడ్, సూపర్‌వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

మరో అసోసియేషన్ ఏర్పాటు కుదరదు

కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల తీర్మానం



కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి పరిధిలో కాపు సామాజిక వర్గం 40 సంవత్సరాలు నుంచి కమిటీని రూపొందించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించుకోవటం జరుగుతుందని కార్యవర్గ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్, కార్యనిర్వాహకులు డేగల వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం కొంతమంది పదవీ కాంక్షతో కమిటీలు ఏర్పాటు చేసుకొని అవి కూకట్‌పల్లి కాపు సామాజిక వర్గం తీర్మానాలుగా అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాపు సామాజిక సభ్యులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి కాపు పేరుతో మరో అసోసియేషన్ ఏర్పాటు చేయటం కుదరదని సంఘం సమిష్టిగా నిర్ణయించటం జరిగిందన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నిజాంపేట్: బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీలో సాయి అనురాగ్ కాలనీ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాశిపురం రామాగౌడ్ హాజరయ్యారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సాయి అనురాగ్ సేవా సమితి అధ్యక్షులు ఎండీ షబ్బీర్ అహ్మద్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజకుమార్, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్, వేణు, దుర్గ శ్రీనివాస్, హరి, అజయ్‌కుమార్, సుభాని, జితేందర్ రెడ్డి, పూజారి రాజు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యూస్ పంపిణీ చేసిన ముస్లింలు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో ఆదివారం ‘జల్సా యాదే ఉసేని’ మొహరం సందర్భంగా ముస్లింలు వేడుకలు నిర్వహించారు. 200 లీటర్ల పాలతో జూసు తయారు చేసి 500 మంది పిల్లలకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై జ్యూస్ పంపిణీ ప్రారంభించారు. అనంతరం, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. అదే విధంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు ‘మార్కోజ్ ఆహే సున్నాథ్ బర్కతే రజా’ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, జంగయ్య, అల్లాపూర్ గౌస్, ముక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్, ఆర్గనైజింగ్ టీం నస్రీన్, సలీం, వసీం, వాజిద్, అజీమ్, ఖదీర్, జాకీర్, ఆరీఫ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

కాపు సంఘం లోగో ఆవిష్కరణ

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ రమ్యా సెంటర్‌లోని వరసిద్ధి వినాయకుని ఆలయంలో ఆదివారం కూకట్‌పల్లి కాపు సంఘం నాయకులు తొలి ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూకట్‌పల్లి కాపు సంఘం లోగోను జెమిని సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.



సమ్మెను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం కూకట్‌పల్లి భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. శంకర్, రాములు, సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యాల కోసమే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని విమర్శించారు. 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో మహేష్, రాము, సురేష్, హరీష్, నరసింహ, జ్యోతి, లక్ష్మీబాయి, సావిత్రి, శారద, సరస్వతి, వెంకటేష్, లావణ్య, పద్మ, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దరువు అంజన్నకు శుభాకాంక్షల వెల్లువ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ సభ్యుడిగా నియమితులైన దరువు అంజన్నను ఆదివారం ఆయనను బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు తెల్ల హరికృష్ణ భాగ్యనగర్ కాలనీ మీడియా కార్యాలయంలో సన్మానించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాసరి రాహుల్ ప్రదీప్, భాస్కరాచారి, రాకేష్, కొత్తూరు మహేష్, మారుతి సాగర్, అనిల్ యాదవ్, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న తెల్ల హరికృష్ణ, రాహుల్ తదితరులు

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలి



చింతల్: సుచిత్ర సెంటర్ రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని చింతల్ ఈస్ట్ కాలనీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంటయ్య ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటు లింగంపల్లి స్టేషన్‌కు సుచిత్ర రైల్వేస్టేషన్ 20 కిలోమీటర్లు, ఇటు చర్లపల్లి రైల్వేస్టేషన్లకు 20 కిలోమీటర్ల దూరంలో ఉందని, ఈ స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాప్‌ను ఏర్పాటు చేస్తే కుత్బుల్లాపూర్, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, బాలానగర్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంత వాసులకు చేరువలో ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ఎంపీ.. కేంద్ర రైల్వే శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.





కేపీహెచ్‌బీ డివిజన్ 9వ ఫేజ్‌లోని విజయ గణపతి ఆలయంలో డాక్టర్ శేషలతవిశ్వనాథ్ సంగీత విభావరి, ప్రవచన చక్రవర్తి, బ్రహ్మశ్రీ. డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రవచనంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. – కూకట్‌పల్లి

శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

- ఘనంగా జయంతి వేడుకలు
- పూలమాలేసి నివాళులర్పించిన నేతలు



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు



రామారావునగర్ కాలనీలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా సందీప్ మిశ్రా, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జీఆర్ రమేష్, రవికుమార్, బాల్‌నారాయణ, జగదీష్ చారి, మల్లేష్, ఉదయ్‌కుమార్, అశోక్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ రామారావునగర్ కాలనీలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం బీజేపీ నాయకులు ఆదివారం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు ఎ.గోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ శేరిలింగంపల్లి కన్వీనర్ కె.రాఘవేంద్రరావు, కంటెస్టెంట్ కార్పొరేటర్ సురభి రవీందర్‌రావు హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేణు, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, కనక చంద్రం, మల్లికార్జున్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



బాలానగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలేస్తున్న బండి రమేష్

బాలానగర్: దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా బాలానగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్‌రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధుగౌడ్, యుగేందర్, ప్రసన్న కుమార్, రామ్మోహన్‌రావు, మధుసూదన్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో...

దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్పకృషి చేసిన సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని నాయకులు అన్నారు. ఆదివారం జేఎన్‌టీయూ జాక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ జాక్ అధ్యక్షులు ఆదిమల్ల పవన్‌కుమార్, తేజ, అభిరామ్, వేణు, ప్రభాస్, శ్రీకాంత్, నయన్ సింహ, సాత్విక్, శివకుమార్, ప్రశాంత్, రాము, శ్రవణ్‌కుమార్, ఈశ్వర్, గోపీనాథ్, రాజు, అజిత్, లోకేష్ పాల్గొన్నారు.

పీజేఆర్ నగర్‌లో..

ఆల్విన్‌కాలనీ: పీజేఆర్ నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్‌లోని జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీస్ వద్ద మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌కు ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాళులర్పించారు. నరేందర్ గౌడ్, హరినాథ్, జంగయ్య, నర్సింగ్‌రావు, గడ్డం నర్సింగ్, యాదగిరి, జగదీష్ బాబు, మధుకర్, నరసింహ, సత్యమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సందీప్ స్వామి, గణేష్ పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో నివాళులర్పిస్తున్న జాక్ నేతలు



విగ్రహం వద్ద నివాళులర్పించిన వెంకటేష్ గౌడ్



... కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు